# వయసు - మనసు

"నళినీ పత్రబిందు"

[ చిన్ననాటి సంగతులు కొన్ని సంతోషాన్ని, కొన్ని సంతాపాన్ని కలిగిస్తాయి. వయసుతో పాటు మనసు కూడా పెరిగినప్పుడు చిన్నప్పటి చిలిపి పని ఎలా అనిపిస్తుందో చిత్రీకరించే చిన్నకథ. ]

లీలను అక్కడకు తీసుకు వెళ్ళడం అంత యోగ్యమయిన పని కాదని నాకు తెలుసు. పల్లెటూరు, పట్టణము కాని ఆ ఊరి స్టేషన్లో రైలు దిగగానే నాకు యీ విషయం మరింత స్పష్టం అయింది. ఆ ఊరి మీది మమకారంతో యింతకు ముందు - యీ విషయం విస్మరించాను. గాలికాస్త చలిచలిగా వీస్తోంది. ఎవరికయినా యిటువంటి సాయంకాలం పూట తమ చిన్ననాటి రోజులు-బాల్యంలో చేసిన అల్లరి ముచ్చటలు గుర్తుకువస్తాయి. ఆ రోజులలో గడిపిన పొలాలు, పల్లెలూ, ధాన్యపు గాదెలూ... ఊరి ప్రక్కన చల్లగా ప్రవహించే కాలువ, దానివొడ్డున కూర్చుని దూరంగా కనీకనిపించని అడవి... యివన్నీ గుర్తుకువస్తాయి నాకు. అప్పుడప్పుడు ఊరిగోడల మీద 'టెంట్' సినిమా టాకీసు పోస్టర్లు అతికిస్తారు. వాటిని యిప్పుడు తలచుకుంటే నవ్వువస్తుంది. అంతే! అయితే లీలను యిక్కడికి తీసుకురావడం పూర్తిగానాతప్పు అనడానికి వీలులేదు. 'ఎక్కడికి వెళదాం?' అని నేను అడిగినప్పుడు 'యేదయిని పల్లెపట్టుకు వెళ్ళి వారం పదిరోజులపాటు హాయిగా గడిపేద్దాం' అంది. పల్లెపట్లో హాయిగ గడపవదని నాకు తెలిసిన ఈ మాటపైకి అనలేకపోయాను. మహానగరంలో ఫ్యాక్టరీల చప్పుళ్ళ అలజడులు చేరారు అయినప్పుడు భారతదేశ సంపదంత యీ గ్రామజీవితంలోనే ముడివేసుకుని వున్నదని గాంధీగారు చెప్పిన మాటలు యిప్పటికీ నా చెవులలో వినిపిస్తువుంటాయి అందుచేత లీల 'పల్లెపట్టు' అనడంతోటే నాకు ముందుగా ఆ వూరు స్ఫురణకు వచ్చింది. ఆ వూరిలోనే నా చిన్నతనంఅంతా గడిచిన అక్కడ యిప్పుడు నన్నెవరూ గుర్తుపట్టలేరు; ఎరిగిన వాళ్ళు యెవరూ వుండరు.

రైలుస్టేషన్లో ముసలిపోర్టరును నేను గుర్తుపట్టాను. కాని అతనికి నాముఖం అనవాలు చిక్కినట్టులేదు రైలుస్టేషను దాటి యివతలకు రావడంతోటే ఒక

ఒంటిఎద్దుబండి వుండేది. అది యిప్పుడూ యిక్కడే సాక్షాత్కరించివుంది. ఆగాలి —ఆచీకటి అన్నీనాకు చాలారోజులుగా ఎరిగినవే. అందుచేత కొత్తచోట అడుగుపెడుతున్నట్లే అనిపించలేదు.

'అబ్బ యింత మురికిగా వుండేం. ఈ వూళ్ళోదారిలేదా మీకు?' అంది లీల చేతిరుమాలుతో ముక్కుమూసుకుందుకు ప్రయత్నిస్తూ. అన్ని వూళ్ళు దాదాపు యిలాగే వుంటాయని లీలకు అర్థం అయేట్లు చెప్పడం ఎలా? నేను సూట్‌కేస్ చేతిలోకి తీసుకుని 'నడిచివెళ్ళిపోదాం' అని ముందుకు దారితీశాను. కాలవమీది కర్రవంతెన దాటాం. ముష్టివాళ్ళ గుడిసెలు వచ్చాయి. వాటి పక్కగా దూరదూరంగా నడుస్తున్నాము. ఈ ముష్టివాళ్ళ గుడిసెల దగ్గర నా చిన్నతనంలో రోజుకో రకమయిన అల్లరి జరుగుతూ వుండేది. ఆ అల్లరి అప్పుడు నాకు పూర్తిగా అర్థం అయేది కాదు గాని - యిప్పుడు తలుచుకుంటే వొళ్ళు గగుర్పొడుస్తుంది. పావురాల గూళ్ళలాగ వుంటాయి యీ గుడిసెలు. ఒక్కో గుడిసెలో చాలమంది కాపురం వుంటారు. లీల 'పల్లెటూళ్ళంటే యిలా వుంటాయనుకోలేదు నేను' అంది. 'ఇంక యేంచూశావు? ముందువుంది ముసళ్ళ పండుగ.' అనుకున్నాను మనసులో. ఈ యిళ్ళ పక్కనుంచి నడవడం గుంటలలో నుంచి నీళ్ళు మా బట్టల మీద పడకుండా జాగ్రత్తపడడం -యితంతా సంగీతం వింటూన్నంత తమాషాగా వుంది నాకు.

ముందుగా యిదంతా లీలకు చెప్పడం మంచిది. లీలకు యీ వాతావరణం కొత్త. దీన్ని ఆకళింపు చేసుకోవడం కష్టం. సిమెంట్ రోడ్డుమీద నడిచి కాలేజికి వెళ్ళిరావడం కాదు, యిక్కడి జీవితం. ఈవాతావరణానికి మనిషి ప్రత్యేకంగా అలవాటుపడాలి.

స్కూలుభవనం, దేవాలయం దాటి పైకి నడిచాం. పన్నెండేళ్ళ వయసు వచ్చేదాక ఈ రోడ్డు నాకు కొట్టినపిండి. ఈ వూరువిడిచి వెళ్ళిపోయిన తరువాత కూడ నా జీవితంలో చెప్పుకోతగినంతగా సిరిసంపదలు కురవలేదు. అలాగని దరిద్రంతో వేగిపోనూ లేదు. నాకు యీపాత వాసనలు యింక గుర్తువున్నాయి గనుక అసహ్యం అనిపించడం లేదు.

'ఒకటే హోటలు వుంటుంది యిక్కడ. సామాన్యమయినది. ఎక్కువ అంతటి గలదరగోళం వుండదు. గది తీసుకుని భోజనం తెప్పించుకుందాం. హాయిగా నిద్రపోదాం' అన్నాను. నేను వంటరిగావుంటే ఎంతబాగుండేది- అనిపించింది, ఒక్క క్షణం. ఊరు విడిచి పెట్టి వెళ్ళిన తరువాత మళ్ళీ ఎప్పుడూ యిక్కడికి రాకపోయినా యిక్కడి పరిస్థితులూ వస్తువులూ అన్నీ నాకు బాగా గుర్తే. కొన్ని సంవత్సరాలుగా యిక్కడ లేకపోవడం నాకేం కొత్త అనిపించడం లేదు. ఇక్కడికి వచ్చిన తర్వాత వెనకటి వుట్టాలు కొన్ని గుర్తుకు రాసాగాయి. నాకిక్కడ ఎన్నో పాత విషయాలు గుర్తువస్తాయి. వాటిని మననం చేసుకోవచ్చును అయితే నా ఏకాంతానికి లీల అటంకం. లీలతో

ఇక్కడకు రావడం వల్ల పాత సంగతులను మనస్ఫూర్తిగా యేకాగ్రంగ నెమరు వేసుకోవడం సాధ్యం కాకపోవచ్చును. అయినా నాకు కిం యేమవుతుంది?

యాదృచ్ఛికంగా ఒకళ్ళ కొకళ్ళం తారస పడినాము. సంభాషణ సాగిన కొద్దీ పరస్పరం యిష్టం పెంచుకున్నాం. కొన్ని రోజులు కలిసి వుండాలనుకుని యేకాంతం కోసం యిక్కడకు వచ్చాం. కాని నాకు యిప్పుడు-యిక్కడికి కింతో పాటు కాకుండా వంటిగ రావలసిందేమో అనిపించింది. నిజానికి యిందులో కిం తప్పేమీలేదు. నా జ్ఞాపకాలలో ఆమెకు స్థానం లేకపోవడం ఆమె తప్పు యెలా అవుతుంది? ఇక్కడికి కాకుండా- నాకు కొత్తగా పరిచయం లేని చోటుకు- మరో ప్రాంతపు పల్లె పట్టుకు వెళ్ళి వుండే యింత విక్ని వుండేది కాదు వుండేది కాదునాకు.

నాకు తెలియని కొన్ని మార్పులు కనిపించసాగాయి యిక్కడ. హోటలు ఇది వరకు వున్నచోట లేదు. అక్కడో పెద్ద టౌన్ హాక్ లాంటిది వెలిసింది. దాని ప్రక్కన సినిమా హాలు. హోటలు, హోటలు పక్కగా కాళీ స్థలం ఇవన్నీ యిదివరకు నా చిన్న తనంలో వుండేది కాదు. ఈ పక్క నుంచి వెడితే కొంత దిగువ భాగానికి తీసుకు వెడుతుంది.

'అప్పుడు ఇంత అట్టహాసం వుండేది కాదు యిక్కడ' అన్నాను.

'అప్పుడు? ఎప్పుడూ?'

'నీకు చెప్పలేదు గదూ? నేను యీ వూళ్లోనే పుట్టింది.'

'అలాగ! ఇప్పుడు నన్ను తీసుకు వచ్చినందుకల్ల నీ మనసుకు హాయిగా ఆనందంగా వుందనుకుంటాను నీ చిన్న తనంలో- నాలాంటి అందమయిన అమ్మాయితో ఒంటరి తనం గడపటాన్ని గురించి కలలు కనివుంటావు' అంది కిం మత్తుగా నవ్వుతూ.

'అవునవును' అన్నాను అవును. ఇందులో ఆమె తప్పు యేముంది? కిం బాగానే వుంది. ఒంటికి రాసుకున్న పౌడరు సువాసన నాకు ఆనందంగానే వుంది పెదిమల మీది ఎర్ర రంగు 'మాదకం'గా వుంది. కాకపోతే యిదంతా శాస్త్ర కర్పుతో కూడుకున్న వ్యవహారం. అయితేనేం? మనసుకు కలిగే ఆనందం కొంత వుందిగదా - యిక్కడ - యింత కాలం తర్వాత - డబ్బు ఖర్చు చేయడంలో.

ఆ రోడ్డు చివరనే తారట్లాడసాగాను. ఏదో ఆలోచన నా మనసులో మెదులుతోంది. ఇదేమిటో నాకు స్పష్టంగా రూపొందడంలేదు. చిన్న తనంలో జరిగిన సంఘటన యేదో గుడ్డిగా లీలగా మెదులుతోంది అది గుర్తుకు తెచ్చుకుందుకు ప్రయత్నిస్తున్నాను చంకల్లో సంచులు తగిలించుకుని పిల్లల గుంపు అటు వయిపుగా రాకపోయినట్లయితే యీ సంఘటన అప్పుడు నాకు గుర్తుకు వచ్చేది కాదేమో. అవును చిన్న చిన్న పిల్లలు. మగవాళ్లు... ఆడవాళ్లు... అందరూ చేతి సంచులు తగిలించుకుని తీం తీం నడుస్తున్నారు అందరూ చక్కని దుస్తులు ధరించివున్నారు. ఆడ పిల్లల జడలలో రిబ్బన్లు రకరకాల రంగులలో

పెరిగిపోతున్నాయి. వాళ్ళ మనసులలో అప్పుడే నేర్చుకున్న 'నృత్య భంగిమ' కదలాడుతూ వుంటుంది. వాళ్ళంతా 'డ్యాన్స్' స్కూల్ నుంచి వస్తున్నారు. కొంత పైదికి వెళ్ళే దారిలో ఓ అర ఫర్లాంగు దూరంలో చిన్న మేడ వున్నది. అక్కడ డాన్స్ పాఠాలు చెబుతారు. చిన్నప్పుడు నేనూ అక్కడ పాఠాలు నేర్చుకున్నాను. లీలా యిప్పుడు నా ప్రక్కన వుండకపోతే ఎంత బాగుండును, అనుకున్నాను. ఇంకా యింకేదో వుంది తను మరచి పోయినది యింకెంతో వుంది. ఏదో వుంది అంతా గుర్తు వస్తే యెంత ఆనందంగా వుంటుంది. మెదడు లోపలి పొరలలో యేదో బాధ మెలి తిరుగుతోంది.

హోటల్ గదిలోకి చేరుకోగానే ముందు కాస్త కాఫీ టిఫిన్ తీసుకున్నాము. భోజనం వడ్డించటానికి యింకా గంట టైము వున్నా పడుతుందన్నారు బేరర్. తయారు కాగానే తీసుకురమ్మని పంపేశాను వాడిని. గదిలో ఉత్తినే కూర్చోవడం ఎందుకని లీలతో యిలా అన్నాను: 'నువ్వు విశ్రాంతి తీసుకుంటూ వుండు. నేను ఒక పావుగంట సేపు నాలుగు వీధులూ చుట్టి వస్తాను. ఏమయినా చూడదగినవి వుంటే రేపు నిన్ను తీసుకు వెళ్ళటానికి తేలిక అవుతుంది' అన్నాను.

నేను అలా కొండ వయిపు నడిచాను. ముందంతా కొత్త కొత్త ఇళ్లు అగుపిస్తున్నాయి. నాకు గుర్తున్న పొలాలను ఇవన్నీ అడ్డుగా నిలుచున్నాయనిపిస్తోంది. మెల్లగా గుర్తు తెచ్చుకుంటూ ఆ ఇంటి వయిపు నడిచాను. ఆమె ఇంకా అక్కడే వుండి వుండాలి, ఆమె ఇంకా డ్యాన్స్ పాఠాలు చెబుతూ వుండాలి. ఆ రోజుల్లోనే ఆమె వయసు ముప్పయి-అయిదు నలభై లోపు వుంటుందని చెప్పేవాళ్లు. నాకు ఆ యింటిలోనుంచి మద్దెల చప్పుళ్ళు వినవస్తున్నాయి. ఆమె యింకా అదే సిలబస్ - అదే వేళలు పాటిస్తోందనుకుంటాను సాయంత్రం ఆరు - యేడు గంటల మధ్య ఎనిమిదేళ్ళలోపు పిల్లలు, ఏడు నుంచి ఎనిమిది వరకు - పదమూడేళ్ళలోపు వాళ్ళు. నేను ఆ యింటి గేటు పక్కకు వత్తిగించి లోపలకు నాలుగు అడుగులు వేశాను ఇంకా ఏదో గుర్తుకు తెచ్చుకుందుకు ప్రయత్నించాను.

ఇక్కడి వాతావరణం కొంత పైదికి చిన్నదాని-కొండ దారిలో మధ్యగా వున్న యిల్లు యింట్లోంచి వినిపించే సంగీతం ఆకులు గలగలలాడే చప్పుడు యా-కొద్దిగా ఒళ్లు పులకరించేట్లు చేసే చలి... వీటిలో యేదో నాకు పూర్వస్మృతులు కలుగ చేస్తున్నాయో చెప్పటం కష్టం. ఇప్పుడు ఆమె ముఖం నాకు - ఆ అమ్మాయి ముఖం - వేరుగా యే ఫోటో చూడనవసరంలేకుండా గుర్తుకు వచ్చింది. అతి తేలికగా ఆ చిత్రం నా మనసులో రూపుదిద్దుకుంది. ఆమె నాకంటె ఒక సంవత్సరం పెద్దది. అప్పుడు...ఎనిమిదేళ్ళ అమ్మాయి అనుకుంటాను. చాలా అనురాగంగా ఆత్మీయంగా వుండేది ఆమె సన్నిధి నాకు. అటువంటి ఆత్మీయత తరువాత యింకెవరిపట్లా యేర్పడలేదు. ఆమెపట్ల అనురాగంతో హృదయం నిండి

పోతూవుండేది. ఈ అనురాగం ఒకరికి ఒకరికి పైకి వస్తూ వుండేది. తలచుకున్న కొద్ది పొంగిపోర్లుతూ వుండేది. ఇదో గొప్ప అనుభూతి నాకు. చిన్న పిల్లల ప్రేమానురాగాలను గురించి నేనెప్పుడూ నవ్వులాటగా భావించే వాడిని కాదు. ఈ ఆత్మీయత నుండి విడి పోవలసివచ్చినప్పుడు ఎంతో దుఃఖం అనిపించేది మనసుకు కాని విడిపోద తప్పదు ఎంత సేపు దగ్గరగా కూర్చున్న తృప్తి పరిపూర్ణతలేనప్పుడు విడిపోక మరో మార్గం యేముంది? ఎన్నో కథలు ఊహించి అల్లి ఆమెకు చెబుతూవుండేవాడిని. ఇళ్ళు కట్టడం గురించి గాలి వానలూ, అగ్ని ప్రమాదాలు ఇళ్లు కూలి పోవడం, కాలి పోవడం గురించి యేదేదో నా మనసుకు వచ్చినట్టుగా తోచినట్లుగా చెప్పేవాడిని. కాని యెప్పుడూ ప్రేమను గురించి పెళ్ళిని గురించి యెప్పుడూ యే మధు పాయిగానయినా మాట్లాడేవాడిని కాదు. అదంతా ఆ వయసులో సాధ్యం కాదని తెలుసును. అయితే తెలిసినంత మాత్రం చేత యీ బాధ విరహం అంతా తీరి పోతుందనుకోవటానికి లేదు మేం ఆడుకునేటప్పుడు - దాగుడు మూతలు, కళ్ళ గంతల ఆట లాంటివి ఆడే టప్పుడు యెప్పుడూ నేనే దొంగగావాలని చూస్తూవుండేవాడిని. ఎందుకంటే దొంగ నవుతే ఆమెను ముట్టుకుందుకు పట్టుకుందుకు అవకాశం వుంటుంది. అయితే ఆలా ప్రయత్నం చేసే వాడిని గాని ఎప్పుడూ ఆమెను పట్టుకోగలిగేవాడిని కాదు. ఆమె ఎప్పుడూ నన్ను తప్పించుకుంటూ నా నుండి దూరంగావుండేందుకు ప్రయత్నిస్తూనే వుండేది.

అయితే ఓ ఆరు నెలల పాటు ప్రతి రోజూ సాయంకాలం నాకు మహదావకాశం కలుగుతూ వచ్చేది. ఆమెతో కలిసి ఒక అరగంటసేపు డ్యాన్సు చేసేవాడిని. అయితే యేమయింది? ఆ 'టెరమ్' పూర్తి అయ్యే రోజున ఆమె చెప్పింది; పై సంవత్సరం నుంచి తన వయసు పెరిగి పోతోంది గనుక మరో పెద్ద తరగతిలో చేరిపోతున్నానని. ఆమెకు నేనంటే యిష్టం, ఆమె ముఖం కవళికలను బట్టి నేను యీ విషయం కనిపెట్టగలను. అయితేనేం? మా ప్రేమను వ్యక్తం చేసుకోగల అవకాశం గాని-సదుపాయం గాని లేకుండా పోయింది. అప్పుడప్పుడు పండుగలు పబ్బాలు అయినప్పుడు ఈ యింట్లోనో. ఆమె యింట్లోనో కలుసుకుంటూ వుండేవాళ్లం. అయితేనేం? డ్యాన్సు పాఠం పూర్తి అవటంతో కలిసి చెట్టాపట్టాలు వేసుకుని ఇళ్ళదాకానయినా పరుగులు తీసే వాళ్ళం కాదు, అలా ఎలా కుదురుతుంది? ఆమె ఆడపిల్లలతోపాటు నడిచేది. నేను మగ కుర్రవాళ్ళతో వాళ్ళ వేధింపులన్నీ భరిస్తూ నడుస్తూవుండేవాడిని,

ఇంటి గుమ్మం ముందుకు వచ్చినిలిచాను. ఇంత సేపూ ఒంటరిగా ప్రయాణం చేసి చివరకు హోటలు రూంకువెళ్ళి లింతో గడిపివేయడంలో యేం తమాషా అనిపించింది. ఏదో అమాయకత్వం, ముగ్ధత్వం-దానిలోనే కొంత మనోహరమయిన భావం వుంది ఇప్పుడు ఒక అమ్మాయిలో అంతయిష్టం, మక్కువ కలుగకపోతే యింకో అమ్మాయిని తెచ్చు

కోగలను కాని అప్పుడు! అప్పుడా పనిచేతకాదు. నాకు చేతనయినదల్లా యేదయిన మధురమైన భావాన్ని కాగితం మీద రాసి ఆ కాగితాన్ని గేటుముందు వున్న చెట్టు తొర్రలో పడవేస్తూవుండే వాడిని. ఆఁ! ఇప్పుడు నాకు గుర్తు వచ్చింది. అప్పుడు నా మానసిక సంక్లేషణం ఎలా తీర్చుకునే వాడినో. ఆమెకు ఎప్పుడో ఒకమారు ఆ చెట్టు తొర్రను గురించి చెప్పాను. ఎప్పు డయిన ఆమెకూడా ఆ చెట్టుతొర్రలో చెయ్యిపెట్టి నేను వ్రాసిపడవేసిన ప్రేమ సందేశాలను అందుకుంటుందని నా ఆకాంక్ష. అయితే ఈ సందేశం యే లోటు అప్పుడు నాకు స్పష్టంగా అర్థం అయేదికాదు. తెలిసివచ్చేదికాదు. ఆ రోజులలో ఊహలకు ఆశలకు, రూపం కల్పించడం ఎంత కష్టం! రూపకల్పన చాలా కష్టంఅయినా మనసులోని బాధ- తీయటి బాధ మట్టుకు విపరీతమనే అని పించేది. ఇప్పుడు అటువంటి బాధ అను భవంలోనికి వచ్చినపుడు...ఆ రోజుల లోని భరించరాని బాధ యిందుకు యే మాత్రం తీసిపోదనిపించింది. నేను చెట్టు తొర్రలో పడవేసిన సందేశం ఎన్నో రోజులు అక్కడే వుండిపోవడం, నేను ప్రతిరోజు గమనిస్తూ వుండేవాడిని. నిరాశపడిపోతూ వుండేవాడిని. అలా కొన్నాళ్ళకు - డ్యాన్స్ పాఠాలు అయి పోయినై. మళ్ళీ సంవత్సరంవరకు అటు వెళ్ళవలసిన అవసరమేలేదు. బహుశ అప్పటిదాక ఆ కాగితం అక్కడే వుండి వుంటుందనుకున్నాను.

ఇంటి గుమ్మంనుంచి వెనక్కు వచ్చాను. ఆ చెట్టును చెట్టుతొర్రను తిరిగి ఒకమారు చూడాలనిపించింది. దగ్గరగా వెళ్ళాను. ఆ చెట్టుతొర్ర అలాగే అక్కడే చెక్కుచెదరకుండా వుంది. బ్యాంక్ ఖజానాల కంటె యిదే ఉత్తమ మయినచోటు అనుకున్నాను. నాకు తెలియకుండానే నా చేతివేళ్ళు ఆ చెట్టు తొర్రలోనికి వెళ్ళినాయి లోపల యేదో కాగితం చుట్ట తగిలింది. బయటకు లాగాను. కాగితం చాలా పాతబడి పోయివుంది ఒక రకమయిన కావి రంగు వచ్చేసింది పై పొరకు. అగ్గి పుల్ల వెలిగించి ఆ కొద్దిపాటి వెలుతురులో కాగితం పొరలు విప్పిచూశాను. ఆ కాగి తం మీద గీసివున్న బొమ్మ చూచి నిర్ఘాంతపోయినాను. ఇందులో యేమీ పొరపాటులేదు. అదినేనువేసిన బొమ్మే. బొమ్మక్రింద నేను వ్రాసిన 'సంతకం' స్పష్టంగా కనిపిస్తోంది. ఇంతవరకు ఆ బొమ్మ! ఒక ఆడమనిషి, మగ మనిషి కూడిన బూతుబొమ్మ: ఛీ ఛీ; అనిపించింది - యిప్పుడు ఏవేవో అసహ్యమయిన జ్ఞాపకాలుకూడా కలిగి నాయి. అవన్నీ గుర్తుపట్టలేకపోయినాను. సాధారణంగా యిటువంటి బొమ్మలు పబ్లిక్ లావెటరీలలో గోడలమీద కుచ్చి తులు, కుచ్చమనస్కులు గీస్తూవుం టారు, యిప్పటికిని. అయితే యిప్పుడు నాకు గుర్తువచ్చినది మాత్రం- ఆ చిన్న తనపు అమాయకత్వం, తీవ్రమైన కాంక్ష; తీయనిబాధతో మనసు మెలి కలు తిరిగిపోవడం-మట్టుకే.

నన్ను యెంతో నిరాశ ముప్పిరి

(మిగతా 62 వ పేజీలో)

ద్వారా గుర్తుచేస్తూవచ్చిన హాక్స్లీ గురించి, (సాంఘిక, మత, రాజకీయ తాత్వికరంగాలపై దాడులుచేసి గాయపరకూడదు సహితీ విమర్శకుడు... గొప్పకవికున్న జ్ఞానం అతని రచనలో ఇమిడి వుంటుంది.) 'రచయిత తన అహాన్ని వ్యక్తిత్వాన్ని త్యాగంచేసి ప్రత్యేకతని నశింపు చేసుకోగలిగినప్పుడే సాహిత్యం ఉత్తమ స్థాయిని చేరుతుందన్న అభిప్రాయం ప్రచారంచేసిన 'ఎలియట్'ను గురించి తెలుగు పాఠకులకు పరిచయంచేసిన రచయిత బుచ్చిబాబే అంటూ జానకిరామ్ కూడా తమ స్వీయచరిత్రలో 'నాకు ఎలియట్‌ను గురించి పరిచయంచేసి ఆయనతో అభిరుచి కలిగించింది బుచ్చిబాబు' అంటారు.

బుచ్చిబాబు 1916-1967) యాభై యేళ్ళలో పండిన నిండు జీవితం అనుభవించారు. జీవితకాలంలో కాలేజీలో కొంతకాలం, ఆకాశవాణిలో 22 సంవత్సరాలు పనిచేశారు రచయితగా తెలుగు పాఠకులకు సేవచేశారు. సాహిత్య చరిత్రలో ఆయన చిరస్థాయిగా నిలచిపోతారు. 'చివరకు మిగిలేది' అన్న నవల ఆయన రూపొందించుకొన్న తాత్విక దర్శనానికి మూర్తి.

బుచ్చిబాబు రచించిన అనేక కథలలో నుంచి అయిదింటిని (నిరంతర త్రయం-మేడమెట్లు-ఎల్లోరాలో ఏకాంత సేవ-అరకులోయలో కూలిన శిఖరం-చైతన్య స్రవంతి) ఎన్నికచేసి యువ శేషచలం అండ్ కంపెనీ మచిలీపట్టణంవారు 1972లో ఒక కథా సంపుటం ప్రచురించారు అంతకు ముందు విజయవాడలోని ఒక ప్రచురణ సంస్థ ఆయన కథ సంపుటాలు కొన్ని ప్రచురించారు

రచన అనేది కాలక్షేపానికి కాకుండా ఒక ప్రయోజనంకోసం కనీసం రచయిత ఆత్మానుభూతిని పాఠకులతో పంచుకోవడం అయినా జరగాలి-అనే సిద్ధాంతాన్ని నమ్మి ఆత్మసాధనలో పెట్టినవాడు బుచ్చిబాబు ఈయన రచనలన్నింటి మీద సమగ్రమయిన పరిశీలన గ్రంథం ఎవరేనా తయారుచేస్తే అది ఉపయుక్తము ప్రయోజనకరము అవుతుంది.

---

(58 వ పేజీ తరువాయి)

గొన్నట్లుంది.

'పోనీలే, లింయుక్కడికి- ఈ వాతావరణానికి అంత సరిపడనిది యేమీ కాదులే అనుకున్నాను కాని ఆ రాత్రి ఏం నా దగ్గరనుంచి దూరంగ జరిగి నిద్రకు ఉపక్రమించినప్పుడు నా చిన్ననాటి బొమ్మలోని ప్రగాఢమయిన అమాయకత్వం యేదో నాకుతెలిసి వచ్చింది. అప్పుడు నేను ఆ జాతు బొమ్మ గీసినపుడు యేదోగొప్పభావాన్ని సుందరమయిన రూపంలో తీర్చిదిద్దుతున్నానని అనుకున్నాను. అయితే యిప్పుడు ముప్ఫయి సంవత్సరాల అనంతరం-అది జాతు బొమ్మలాగ అగుపిస్తుంది. దాన్ని తలచుకుంటే సిగ్గు; ఎలాగీగానా అని వ్యథ కలుగుతున్నాయి.

(గ్రాహమ్ గ్రీన్ కథానిక దీనికి ఆధారం)